
పిల్లలమర్రి వెంకట రామలింగయ్య

## ఆయుధశాసనం అతిక్రమిస్తే



★

శాస్త్రి:—"అయ్యో అయ్యో! అదేమిటండీ రామలింగంగారూ! రెండుచేతులకీ కట్టుకట్టుకున్నారు ?"

రామలింగంగారు:—"ఆయుధశాసనం అతిక్రమిస్తే అనుభవింపక తప్పుతుందా ?"

శాస్త్రి:—"ఐతే మీరేమన్నా విప్లవచర్యలూ అవీ—"

రామలింగం:—కాదండీ, మా ఆవిడ వొకప్రక్క వద్దంటూనేవుంది; ఏదో కాస్త సహాయం చేద్దామని కొబ్బరితురుముమీద తురుముబోయాను; ఆమె వేసిన ఆయుధశాసనం అతిక్రమించినందుకు చేతగాని నాచేతులు తెగినై."

★

# సీతారామయ్య

★ ★ ★

శ్రీ వెంకటశాస్త్రి

అబ్బ! ప్రద్దీ యింతే, దీం దుంపతెగ!" అనుకున్నాడు సీతారామయ్య. సీతారామయ్యలో యిన్నాళ్ళబట్టీవున్న సహనం చటుక్కున మాయమయింది.

ఆనాడు జరిగినదాన్ని పురస్కరించుకుని సీతారామయ్య పోయిన నాలుగేళ్ళలో జరిగినవన్నీ ఓమారు వల్లించుకున్నాడు.

నాలుగేళ్ళకిందట అంటే తను వొక్కడే వుంటున్నప్పుడు, ఎంతహాయిగా వుండేవాడు తను! ఏనాడు వచ్చిందోగాని భార్య దరిద్రాన్ని వెంటబెట్టుకొచ్చింది. వచ్చిన నాలుగోరోజున ఏమీ జబ్బు లేకుండానే, చేతికి అక్కరకొచ్చే తమ్ముడు పోయినాడుకదా! తనకుమట్టుకేం బాగా ఏడ్చింది గనకా!—ఉన్నవూళ్ళో పలుకుబడి పోయింది. పోతేపోయిందిలే అని అనుకుంటె యింక గడిచేదెట్లా!

మరీ నాలుగురోజుల్నుంచి సీతారామయ్యకు ప్రతివస్తువా పోవటం మొదలుపెట్టింది. దీనికీలకం ఏమిటో అర్థంగాలేదు. ఎవరికన్నా చెప్పుకుందామా అంటె వినేవాడికి నవ్వుగానే వుంటుంది మరి: అనుభవించేవాడికిగాని తెలీవు కష్టసుఖాలు.

తనయింట్లో ఎన్నిపోయినా సీతారామయ్య యింతవరకూ చలించలేదు. యింట్లో గడియారం వున్నట్టువుండి ఆగిపోయింది. అంతటితో వూరుయింట్లో తనకళ్ళజోడును పిల్లితొక్కింది. ఈ రోజుల్లో షుమారు ముప్ఫైరూపాయల వస్తువది. అప్పటికీ సీతారామయ్య ఏమీ అనుకోలేదు. పైగా నవ్వి వూరుకున్నాడు. పెళ్ళానికి తెలీకుండా పిల్లిని వెదకటం మొదలుపెట్టాడు.

చదువుకుంటుంటె చటుక్కున లైట్లు ఆరిపోయినయి. సీతారామయ్య భార్యకు యిది అశుభం. అని తోచినా అతగాడికేమీ అనిపించలేదు. "పోండి మీదుంపతెగ" అని అనుకుని పైన తుండుగుడ్డ వేసుకుని బయటపడ్డాడు.

కాని ఆనాడు సీతారామయ్య విసుక్కున్నాడు. విసుక్కోక ఏంచేస్తాడు! సీతారామయ్య జీవితంలో విసుక్కోటానికి అదే మొదటిసారి.

ఎందుకంటె పద్దెనిదేళ్ళబట్టీ వుంటున్న కలం కాస్తా మాయమయింద. సీతారామయ్యకు పిల్లలు పుట్టకపోయినా అంత దిగులనిపించేది కాదుగాని కలం కన్పించకపోయేటప్పటికి లబలబలాడాడు.

"కలం! యీరోజుల్లో అల్లాంటిది దొరక్తేం" అనుకున్నాడు. యిది కేవలం సీతారామయ్యకు కలంమీదగల మోజుమట్టుకుగాదు. నిజంగూడా అంతే!

సీతారామయ్యకు పెళ్ళాంమీదకన్నా కలంమీద ఎక్కువప్రేమ. అసలు అదీగాక కలానికి తన దగ్గర పద్దెనిమిదేళ్ళ సర్వీసువుంది,

మొదట్లో సీతారామయ్య కలం పోయిందంటెచెప్పకుండానా! ఎక్కడన్నా సూర్యుడు పడమట పుట్తాడూ? అబ్బే!

సీతారామయ్యకు నిజంగా ఆనాడు దుర్దినమే. రోజూ వుండే చోట్లో కలంలేదు. కళ్ళు నులుపుకున్నాడు. పుస్తకం పక్కస్తలంలో ఏమీలేదు. కాని కలంవున్నట్టే అన్పించింది. "అమ్మ! దొంగ" అంటూ వెళ్ళాడు నెమ్మదిగా. కాని మంత్రం పెట్టినట్టుగా కలంలేదు. పుస్తకంలోంచి రెండు బొమ్మలు బయటకువచ్చి పోట్లాడుకుంటున్నయి.

కలంవుండేచోట్లే కాకుండా, వుండదగ్గచోట్లు కూడా చూశాడు. లేదు. సీతారామయ్యకు ఆశ్చర్యం వేసింది. కలం చెప్పకుండా మాయమయింది.

భార్యకూడా మాయమయిందేమో! ఏమో, ఏంపాడో! లోపలికి పోయి చూశాడు. మంచంమీద జ్వరంతో అవస్తపడ్తూ పడుకొనివుంది, సీతారామయ్యను చూసి లేవలేదు. సీతారామయ్య అదో విధంగా చూశాడు.

"మళ్ళా ఆయాసం వచ్చిందండీ" అంది భార్య,

సీతారామయ్య దృష్టి కప్పుమీదకు పోయింది. అక్కడికి కలం ఎలుకలవల్ల పోయిందేమో!

"ఏవిటా యిందాకట్నించి వెతుకుతున్నారు" అంది భార్య.

ఆ, వోరి పీక్కదుంపతెగ! ఆడవాళ్ళు ఎంతలో

తెలియకుండానే తనపని చూసుకుంటున్నాడే! అందుకనే ఒకాయన ఎప్పుడూ పుస్తకాలు చదివి విజ్ఞానం సంపాదించాల్సనుకుంటుంటె, యింకో ఆయన వెళ్ళి చెప్పాట్ట, 'ఎందుకోయి నీపెళ్ళాన్ని సరిగ్గా అర్థంచేసుకో' అని. యిప్పుడు తెల్సింది దాన్లోని అంతరార్థం.

"ఏవిటండీ"

"ఏమీలేదు" శీతారామయ్యకు తనకలం పోయినట్లు చెప్పటానికి మనస్కరించలేదు.

శీతారామయ్య ప్రతిమనిషినీ పరీక్షించడం మొదలుపెట్టాడు. ప్రతివాడి జేబుతట్టూచూశేవాడు. తమషా! ఆకలం ఎక్కడోవుండి తనని పిలిచి నట్లుండేది శీతారామయ్యకు.

రాట్నంముందర కూర్చున్న శీతారామయ్య కేమీతోచలేదు. చక్రం మొదట్లో తిరగనేలేదు. రోజూ తీసేదారానికి పురి వుండేదికాదు. యివ్వాళ దారానికి పురి ఎక్కువయింది. పుటుక్కుమంది. శీతారామయ్య చటుక్కునలేచాడు.

"ప్రతిదీ, యింతె దీందుంపతెగ!" అనుకున్నాడు శీతారామయ్య. పెళ్ళాం మాటకూడా శీతారామయ్యను ఆపలేకపోయింది.

లోపల్లోపల తనకే తెలీకుండా గొలుక్కున్నాడు శీతారామయ్య.

శీతారామయ్య ఎవరితట్టూ చూడకుండా ఊరి బయటకువెళ్ళి కళింగుమీద కూర్చున్నాడు. నీళ్ళ పాముకూడా తనకలం మాదిరిగానే వుంది. "ఛా" అని పామును చంపాడు.

తన దర్రిద్రానికి కారణం ఏమిటి! ఎన్నిపోయినా తనకు కలంవుంటె బాగుండేదికా!

మరీ నాలుగేళ్ళబట్టి తనకనర్థం బట్టుకుంది. భార్య—ఆ, అంత దరిద్రురాలు మరొకతెలేదు, రెండోపెళ్ళి చేసుకుంటె!

ఛా, తప్పు. అప్పుడు రెండో కలం కొనుక్కోవాల్సనిపిస్తుంది. రెండో కలాన్ని ముట్టనని శీతారామయ్య ప్రతిజ్ఞ చేశాడు.

దరిద్రం కాకపోతే, తన ఆఫీసులో అందరూ ప్యాసయిన ఎకౌంటెస్టు, తను ప్యాసు కాకపోవడమేవిటి! యింట్లో ఏనాడు పాదం పెట్టిందో--బస్! లేకపోతే తను బి. ఎ. ఫేస్టున ప్యాసుకాలే!

శీతారామయ్య లేచాడు. చంద్రుడు వెలుగుతున్నాడు. తనని ఎగతాళి చేస్తున్నట్టుగా అన్పించింది. "చూడు, కలం దొరకనీ, నీపని చెప్తాను. నీమీద ఎట్లా రాస్తానో" అనుకున్నాడు శీతారామయ్య. కాని చంద్రుడు నవ్వుతూనే వున్నాడు.

శీతారామయ్య కవి. అప్పుడు ఆ విషయం స్ఫురణకొచ్చింది. ఏం, దేశం తన కావ్యాన్ని మెచ్చుకోకపోతే! ఎప్పుడోప్పుడు యూనివర్శిటీ పాఠ్యగ్రంధంగా పెట్టుంది. బస్, అంతే!

నడుస్తున్న శీతారామయ్యకు యిల్లు కన్పడ్డది. లోపలికెళ్ళాడు, లైట్లు వెలుగుతున్నై.

"ఎక్కడా"

"యిక్కడణ్ణే" అంది భార్య చాలా చిన్న గొంతుతో. ఆయాసం అట్లానేవుంది.

"ఎట్లావుంది?"

"అబ్బ, అట్లానేవుందండి. మావాళ్ళకు రాద్దురూ యిక్కడ చేసేదిక్కు లేదాయిరి"

"నోర్మూయి"

శీతారామయ్యకు అంతకోపం రావటం భార్య యింతవరకు ఎప్పుడూ ఎరగదు. అందాకా ఎందుకూ శీతారామయ్యకే తెలీదు!

శీతారామయ్యకు రాయటానికేంవుందీ! కలం లేదు. వుంటేనా! పోయిందని తెలిసే తనభార్య అల్లా అడిగివుంటుంది. లేకపోతే తనభార్య ఎన్నడన్నా అట్లా అడిగి ఎరుగునా!

"యివ్వాళ మందులేదుకద"

"చావు"

"నిజంగానా"—శీతారామయ్య భయపడ్డాడనుకుంది.

"అంతకాక మరెంతలే" అన్నాడు శీతారామయ్య.

నిజంగా ఛస్తే బావుండును. తన దరిద్రం వదులుతుంది. అసలు పెళ్ళాం అన్న పదార్థంలోనే వుంది దరిద్రం. యిది ఛస్తే ఎవర్నీ పెళ్ళిచేసుకోకూడదు. ఉంచుకుంటె మంచిది. "రైటో" అనుకున్నాడు శీతారామయ్య. కదిలాడు మనిషి.

"అయితే ఛస్తుందంటావా" అని తననే ప్రశ్నించుకున్నాడు. తమాషా! ఎంత నిశ్చయంగా వున్న మనిషికి వెంటనే అనుమానం కల్గుతుంది. పోతుంది. తనకలంపోతే! దానికంటె ఎక్కువా తనభార్య! అందుల్లో ఆయాసం వుండనేవుంది. ఆయాసంతోనేగా వాళ్ళమ్మమ్మ పోయింది!

చరచరా నడిచాడు. పెట్టితెరిచాడు. జేబులో డబ్బేసుకున్నాడు. చెప్పకుండా బయటకొచ్చాడు.

శీతారామయ్య బయటికొచ్చేప్పటికి రామయ్య అయినాడు. ఎందుకంటె కొద్దిరోజుల్లో సీత పోతుందిగా! వట్టిరామయ్య మిగులుతాడు.

రామయ్య కొంతదూరంపోయి డబ్బు లెఖ్క-

బాగుందీ" అనుకున్నాడు. యింక ఎప్పుడూ హోటల్లోవుంటే బాగుణ్ణు!

రామయ్య నాల్గురోజులదాకా యింటికిరాలేదు. స్నానంలేదు. ఎండాకాలంగా, తనవొళ్ళు తనకే అసహ్యంవేస్టింది. ప్రతిరోజూ సినిమాకెళ్ళేవాడు. అడిగినవాడికల్లా దానంచేశాడు. యింటికెళ్దామని బయలుదేరాడు. భార్య పోయి వుంటుందా! ఏమో, ఏంపాడో!

డబ్బయిపోయింది, రామయ్యకు పొద్దున భోజనంలేదు, ఆకలనిపించింది. తమాషా! యిన్నాళ్ళూ రెండుపూటలచొప్పున తిన్నా ఒక్కరోజున అన్నం లేకపోతే ఎందుకో యీ రెపరెప! మనిషంత బలహీనుడులేడు ప్రపంచంలో!

రామయ్య మిల్టరీలో చేర్దామనుకున్నాడు. తన భార్యపోతే బావుణ్ణు. ఒకవేళ బతికుంటె తనభార్య మీద కక్షతీరదు. అందాకా ఏదన్నా వుద్యోగం చేస్తే — ఆపైన చేరొచ్చు. ఏం వుద్యోగం దొరుకుతుందీ! ఏదయితే ఏం!

అయితే జేబులో కలంలేదే! ఉద్యోగానికి కలం కావాలిగా! రామయ్యకు తన కలం పోయిందని గుర్తులేదు. యింటికి వెళ్ళి చూస్కోటానికి బయల్దేరాడు.

యింట్లో అడుగుబెట్టగానే "యిన్నాళ్ళనుంచీ ఎక్కడున్నారు" అంది భార్య మూల్గుతూనే!

"ఏడిశావ్—" చావలేదే అని కోపం శీతారామయ్యకు. (మళ్ళా శీతారామయ్య అయినాడు.)

"కిందా, మీదా, అయిందికదా ప్రాణం"

"నన్ను వుద్ధరించటానికే బతికున్నావా" అని యిల్లంతా వెదకటం మొదలుపెట్టాడు.

"ఆ, మర్చిపోయినా. అంత అశ్రద్ధఅయితే ఎల్లా చెప్పండి"

"ఏమిటి నీమొహం"

"చొక్కావేశేప్పుడు జేబులో ఏంవున్నయ్యో చూడక్కర్లే? అది మంచిది కాబట్టి కలం తెచ్చింది."

"ఏదీ"—ఎగిరాడు శీతారామయ్య. శీతారామయ్య గాలిలో తేలిపోయినాడు.

కలం పక్కనేవుంది డాక్టరు బిల్లుకూడా. దీన్ని బట్టి సీతకెంత జబ్బుచేసిందో ఊహించుకున్నాడు శీతారామయ్య. తనెంత ఖర్చుపెట్టాడూ! లేకపోతే హాయిగా వుండేదిగదా. యిప్పుడెవర్ని అడగాలి!

శీతారామయ్య కలం జేబులోపెట్టుకున్నాడు. ఉద్యోగంకోసం వెళ్ళటం మర్చిపోయినాడు.

"ప్రతిదీ—యింతే, దీం దుంపతెగ" అను